
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగిత్యాల

జిల్లా వార్తలు

5★★

ఆదివారం 18 ఫిబ్రవరి 2024

ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు 8లో..

విద్యార్థులు నైపుణ్యాలను మెరుగు పర్చుకోవాలి 8లో..

భారత్ బ్రాండ్ సరుకులేవి?



- జిల్లాలో కనిపించని విక్రయ కేంద్రాలు
- అందుబాటులో లేని సంస్థలకు అప్పగించడం వల్లే...
- రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయాలని డిమాండ్
- వినియోగదారులకు దక్కని రాయితీ బియ్యం
- అమలుకు నోచుకోని కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం

జగిత్యాల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): రోజు రోజుకూ పెరుగుతున్న బియ్యం ధరల తగ్గింపునకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భారత్ రైస్ పత్తా లేకుండా పోయింది. 'దేవుడి వరమిచ్చినా...పూజరి కరుణ కరు వైంది' అన్న చందంగా తయారయింది భారత్ రైస్ పరిస్థితి. సుమారు మూడు నెలల క్రితం బియ్యం ధరల తగ్గింపునకు శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం మార్కెట్‌లోకి భారత్ రైస్ పేరుతో విక్రయాలు జరపడానికి నిర్ణయించింది.

దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం తొలుత భారత్ బ్రాండ్ కింద తక్కువ ధరకు గోధుమ పిండి, పప్పులు, ఉల్లిపాయలు, టమోటాల విక్రయాలను ప్రారంభించింది. భారత్ ఆటాను 2023 నవంబరు 6వ తేదీన ప్రభుత్వం మార్కెట్‌లోకి తీసుకవచ్చింది. ఇది బయటి మార్కెట్‌లో కిలో రూ. 35 దొరుకుతుండగా, ప్రభుత్వం రూ. 27.50కే అందించడానికి నిర్ణయించింది. ఇదే సమయంలో పప్పులు కిలో రూ. 60కి అందుబాటులోకి వచ్చాయి.

కిలో రూ. 29కి బియ్యం విక్రయాలు...

నిత్యావసర సరకుల ధరల పెరుగుదలతో సతమతవుతున్న సామాన్యు లకు కేంద్ర ప్రభుత్వం భారత్ బ్రాండ్ పేరుతో రాయితీపై సరఫరా చేయాలని నిర్ణయించింది. భారత్ రైస్ పేరుతో రూ. 29కే కిలో బియ్యం ఇస్తామని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు. ఇక్కడ వరకు బాగానే ఉన్నా..క్షేత్రస్థాయిలో ఎక్కడ విక్రయిస్తారో సామాన్యులకు తెలియని పరిస్థితి బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం కొత్తరకం కిలోకు రూ. 44కి పైగా, పాత రకం రూ. 60కి పైగా నాణ్యతను బట్టి దొరుకుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చేవి సన్నలా...దొడ్డు రకమా తెలుసుకోవడానికి ప్రజలు మార్కెట్‌లో ఆరా తీస్తే ఎక్కడా సమాధానం లభించలేదు.

ఆలోచన ఘనం...ఆచరణ శూన్యం

భారత్ బ్రాండ్ పథకం ఘనంగా ఉన్నా ఆచరణలో కనిపించడంలేదు. జిల్లాలో నాఫెడ్‌కు విక్రయ కేంద్రాలు లేకపోవడంతో పెద్ద మొత్తంలో వివిధ ఏజెన్సీలకు విక్రయ బాధ్యతలను అప్పగించారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ద్వారా గతంలో 30 క్వింటాళ్ల శనగపప్పు సరఫరా చేయడానికి నిరయించినప్పటికీ అమలుకునోచు కోలేదని సబంధిత వర్గాలు అంటున్నాయి. బహిరంగ మార్కెట్‌లో రూ.90 ఉన్న శనగపప్పును భారత్ దాల్ బ్రాండ్‌తో నాఫెడ్ ద్వారా రూ. 60కే విక్రయిం చాల్సి ఉన్నప్పటికీ అమలు చేయకపోవడంతో పేదలు నిరాశకు గురయ్యారు. పప్పు బహిరంగ మార్కెట్‌లో మొబైల్ వ్యాన్లలో విక్రయించాల్సి ఉండగా, కొనుగోలుదారు పేరు, సెల్ నంబర్ సేకరించి ఎంత మొత్తం విక్రయించాలో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. కానీ ఇప్పటివరకు మార్కెట్‌లో విక్రయాలు జరపలేదు.

చౌకధరల దుకాణాలు మేలు...

భారత్ బ్రాండ్ సరుకులను కేంద్ర ప్రభుత్వం అందరికి అందుబాటులో లేని ఈ-కామర్స్ లాంటి సంస్థలను ఎన్నుకోవడం సరికాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మారుమూల ప్రాంతాల వరకు అందుబాటులో ఉండే చౌకధరల దుకాణాలను భారత్ బ్రాండ్ రాయితీ సరకుల విక్రయానికి ఉపయోగించుకుంటే బాగుండేదని చాలామంది అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల్లో పేదలకు ఉచిత బియ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. గతంలో వీటిని సూపర్ మర్కెట్లుగా మార్చాలనే ఆలోచనలతో రేషన్ డీలర్లకు గోధుమ పిండి, సబ్బులు, ఉప్పు తదితర నిత్యవసర సరుకులను విక్రయించుకునే అవకాశం కల్పించడానికి యోచించారు. అనంతరం ఆ యోచనకు స్వస్తి పలికారు.

అందుబాటులో లేని సంస్థలకు...

కేంద్ర ప్రభుత్వం రాయితీపై సరఫరా చేస్తున్న సరకులు సామాన్యులకు అందుబాటులో లేని నాఫెడ్, ఆన్‌లైన్ కేంద్రాలకు అప్పగించడం సరికాదని విమర్శలు వస్తున్నాయి. నేషనల్ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (నాఫెడ్), నేషనల్ కో ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌సీసీఎఫ్), కేంద్రీయ భండార్ లాంటి రిటైల్ కేంద్రాలకు విక్రయ బాధ్యత అప్పగించడంతో సాధారణ పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల వరకు రాయితీ సరకు చేరడంలేదు. ఈ అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేదని తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి భారత్ బ్రాండ్ సరుకులను పేదలకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రేషన్ డీలర్లకు అప్పగించాలి

గాజెంగి నందయ్య, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు



అర్హులైన నిరుపేద ప్రజలకు తక్కువ ధరల్లో నిత్యావసర వస్తువులను అందించడానికి కేంద్రం అమలు చేస్తున్న భారత్ బ్రాండ్ సరుకుల విక్రయాలను రేషన్ డీలర్లకు అప్పగించాలి. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రేషన్ దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. సంబంధిత దుకాణాలకు భారత్ బ్రాండ్ సరుకుల విక్రయాలను బాధ్యతలను అప్పగిస్తే మేలు.

సివిల్ సప్లయిస్‌కు సంబంధం లేదు

వెంకటేశ్వర్ రావు, జిల్లా పౌర సరఫరా అధికారి



కేంద్రం అమలు చేస్తున్న భారత్ బ్రాండ్ బియ్యం విక్రయాలకు సివిల్ సప్లయి శాఖకు ఎటువంటి బాధ్యతలు లేవు. నాఫెడ్, ఎన్‌సీసీ ఎఫ్, కేంద్రీయ భండార్ లాంటి వాటికి బాధ్యతలను అప్పగించినట్లు తెలిసింది. సంబంధిత అధికారుల దృష్టికి పరిస్థితిని తీసుకు వెళ్లడానికి ప్రయత్నిస్తాము.

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలి : బోగ శ్రావణి ప్రవీణ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు



భారత్ బ్రాండ్ సరుకులను జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలి. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాన్ని అర్హులైన నిరుపేదల ప్రజలకు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. జిల్లాలో మున్సిపల్ కేంద్రాలు, మండలాలు, మేజర్ పంచాయతీలు ఇలా పలు ప్రాంతాల్లో భారత్ బ్రాండ్ సరుకులను అందుబాటులో ఉంచాలి.

ఎమ్మెల్సీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 17: కాంగ్రెస్ పార్టీతోనే కనీస మద్దతు ధర కల్పన సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. సారంగపూర్ మండల పీఏసీఎస్ ఛైర్మన్ నర్సింహారెడ్డి, లక్ష్మిదేవిపల్లి ఎంపీటీసీ మమతతో పాటు 50 మంది, లచ్చక్కపేట గ్రామానికి చెందిన గౌడ సంఘం కార్యవర్గ సభ్యులు శనివారం ఎమ్మెల్సీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువాలు కప్పి మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తాచాటే విధంగా నాయకులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. రానున్న రోజుల్లో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసే విదంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐలు కాంగ్రెస్‌లో చేరగా ఎమ్మెల్సీ కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకుని మాట్లాడారు. దేశాభివృద్ధిలో గల్ఫ్ కార్మికుల భాగస్వామ్యం ఎనలేనిదన్నారు. 10 ఏళ్లలో దేశానికి లక్ష కోట్లు, రాష్ట్రానికి రూ. 10 వేల కోట్ల విదేశీ మారకద్రవ్యాన్ని సమకూర్చారాన్నరు. గల్ఫ్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుకు కృషి చేసేలా సీఎం దృష్టికి తీసుకవెళతానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ కళాశాలలు

జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి నారాయణ

జగిత్యాల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో వసతులు కల్పించడం, ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి నారాయణ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల ప్రచారం కోసం రూపొందించిన వాల్ పోస్టర్లను పలువురు అధ్యాపకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన వసతులను కల్పిస్తున్నామని, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఉచితంగా పాఠ్యపుస్తకాల పంపిణీ, ఉచిత ప్రవేశాలు, ఉపకార వేతనాలను అందిస్తున్నామన్నారు. గత విద్యా సంవత్సరంలో కళాశాల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ర్యాంకులు రావడం అభినందనీయమన్నారు. ప్రస్తుత యేడాది ఫలితాల్లో సైతం వాటిని పునరావృత్తం చేయాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆలియా మక్సుద్, లెక్చరర్లు సమీనా, కొట్టాల తిరుపతి రెడ్డి, లైబ్రరియన్ సంపత్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన సదస్సు

ధర్మపురి, ఫిబ్రవరి 17: ధర్మపురి పట్టణంలోని బస్‌స్టేషన్ వద్ద హెచ్ఐవీ ఎయిడ్స్‌పై కళాజాత అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ పుప్పాల శ్రీధర్ ఆదేశాల మేరకు తెలంగాణ ఎయిడ్స్ సొసైటీ, నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గడ్డం రమేష్ కళాబృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాకారులు హెచ్ఐవీ వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు వాటిపైన కళాబృం దం సభ్యులు ఆట, పాట, నాటకం ద్వారా గంటల తరబడి ప్రజలను చైతన్య పరిచారు.

ఈ కార్యక్రమంలో బస్‌స్టేషన్ ఇంఛార్జ్ వైఆర్‌జీకే, సిబ్బంది రమ, మాధవి, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా Schedule Property - I : శ్రీ ఎగుర్ల గంగరాజు భర్త : మల్లయ్య age : 68, Occ : House wife, R/o. Baalapalli, Jagtial mandal & District garu.

The Open land bearing Survey No. 236/అ/1 having extent 211.38 చ.గ. The Property situated at G.P. Village Maanala, Revenue Mandal Mallial. with in the jurisdiction of Sub-District & Mallial, Registration District Karimnagar. లో కల హద్దులు. తూర్పు : కొస్నవారి భూమి, పడమర : 12 ఫీట్ల దారి, ఉత్తరం : శివాల రాజవ్వ భూమి, దక్షిణం : దాని గంగవ్వ భూమి.

Schedule Property- II : శ్రీ ఎగుర్ల గంగరాజు భర్త : మల్లయ్య age : 68, Occ : House wife, R/o. Baalapalli, Jagtial mandal & District garu.

The Open land bearing Survey No. 220/అ/1 having extent 252.33 చ.గ. The Property situated at G.P. Village Maanala, Revenue Mandal Mallial. with in the jurisdiction of Sub-District & Mallial, Registration District Karimnagar. లో కల హద్దులు. తూర్పు : సుదాల వీరయ్య భూమి, పడమర : కొస్నవారి భూమి, ఉత్తరం : ఉమ్మెనవారి భూమి, దక్షిణం : దాని గంగవ్వ భూమి.

కల దాని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నా క్లయింట్ మెస్సర్స్ శ్రీ రామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచి జగిత్యాల వారి వద్ద తనఖాపెట్టుచున్నారు. కావున ఎవరికయినా ఎలాంటి హక్కులు కానీ అక్షేపనలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (07) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియ జేయగలరు.

ఇట్లు సం/- పిన్నింటి అశోక్, అడ్వకేట్ 3-7-852/1, వాణినగర్లపల్లి, జీవనస్. సెల్ : 9849331558

విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్

రాయికల్, ఫిబ్రవరి 17: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలో భౌతిక, జీవశాస్త్రఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు మండలస్థాయి సైన్స్ టాలెంట్ పోటీలు నిర్వహించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పోటీలు నిర్వహించగా భూపతిపూర్ హైస్కూల్‌కు చెందిన బొడ్డుపల్లి రక్షిత మొదటి స్థానంలో కస్తూరిబా పాఠశాలకు చెందిన దాక్షాయని ద్వితీయ స్థానంలో నిలిచింది. వీరు ఈనెల 20న జగిత్యాలలో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేష్, రాజేశం, కార్తీక్, పద్మ, విజయ్‌కుమార్, రాజేందర్, రమేష్, రత్నాకర్, ఉమారాణి పాల్గొన్నారు.

సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

ఒకరికి తీవ్రగాయాలు



మంటలను అర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి, 17 : మండలంలోని బండలింగాపూర్ గ్రామానికి చెందిన ఎర్రం శంకర్ ఇంట్లో శనివారం సిలిండర్ పేలిన ఘటనలో ఇల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామంలోని ఎర్ర శంకర్ భార్య ఉదయం ఇంట్లో పూజ చేసి దేవుని గుడి ముందు దీపం వెలిగించి పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లింది. అదే సమయంలో ఉల్లి గడ్డలు అమ్ముకోవడానికి కాలనీకి వచ్చిన మహమ్మద్ సాహిద్ శంకర్ ఇంట్లో మంటలు రావడాన్ని గమనించి మాములు మంటలు అనుకొని ఆర్పడానికి నీళ్ల పోయడానికి ఇంటి సమీపంలోకి వెళ్లాడు. ప్రమాదవశాత్తు సిలిండర్ పేలడంతో అక్కడే ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు గమనించి సాహిద్‌ను మెట్‌పల్లి ప్రభుత్వ ఆసపత్రికి తరలించారు. అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.

సంఘటన స్థలాన్ని మెట్‌పల్లి ఎస్సై రషీద్ పరిశీలించి ప్రమాదానికి గల వివరాలను సేకరించారు. గాయాల పాలైన సాహిద్‌ను వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ఆసపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ సాహిద్ చికిత్సకు దాతలు సహకరించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులు గా చేరాలనుకుంటూన్నారా!

అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితె చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు ప్రతిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణిలో మీకు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు మా సిబ్బంది సదా మీ సేవకు సిద్దంగా ఉంటారు

జగిత్యాల : 90001 95562

మెట్‌పల్లి : 96034 91841

A.C.M : 99854 11274

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

రిజర్వేషన్ల అమలుకు అంబేద్కర్ రాజ్యాంగమే స్ఫూర్తి

ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

జగిత్యాలరూరల్, ఫిబ్రవరి 17 : సంక్షేమ పథకాల అమలు.. రిజర్వేషన్ల అమలుకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే స్ఫూర్తి అని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. అనంతరం జగిత్యాల మండలంలోని ధరూర్ జిల్లాపరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో గల మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గదుల నిర్మాణం సరిపోవడంలేదని ఎమ్మెల్సీ దృష్టికి విద్యార్థులు తీసుకురాగా గదుల నిర్మాణానికి కృషిచేస్తానని తెలిపారు. ఈసందర్బంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తానని తెలిపారు. విగ్రహాల ఏర్పాటుతోపాటు అంబేద్కర్ ఆలోచన విధానం అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను అనుగుణంగా సామాజికంగా, ఆర్థికంగా, వెనుకబడినవర్గాలవారికి ప్రత్యేక హక్కులు కల్పించేందుకు విద్యా, ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించేలా రాజ్యాంగం పొందుపరచారని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చంధారజితశేఖర్‌రావు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ భోగ శ్రావణి, మాజీఎంపీటీసీ చందా రాధకిషన్‌రావు, బొడ్డు లక్ష్మణ్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీమెంబర్ రాజ్‌కుమార్, గ్రామ, మండల దళితసంఘాల నాయకులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

కళాశాల విద్యార్థుల ఫేర్‌వెల్ వేడుకలు

మల్యాల, ఫిబ్రవరి 17: మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఫేర్‌వెల్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నతంగా ఎదగాలని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఈ సందర్బంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మోతె శివ రామకృష్ణ, అధ్యాపకులు అత్తినేని శ్రీనివాస్, పొన్నం లక్ష్మీనారాయణ, సంధ్య, నవాబ్, శ్రీనివాస్, శ్రీధర్, రచన, పూర్ణిమ, నరేష్, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలి

మల్లాపూర్, ఫిబ్రవరి, 17 : గ్యాస్ సిలిండర్‌లపై అధికంగా సొమ్ము వసూలు చేస్తున్న ఇండియన్ గ్యాస్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు మల్లయ్య, ఆనంద్‌గౌడ్ అధికారులను కోరారు. శనివారం మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ కార్యాలయంలో కేవైసీ పేరు మీద అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణల మేరకు వారు వినియోగ దారుల వద్ద వివరాలను సేకరించి నిర్వాహకులను నిలదీశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సిలిండర్ వినియోగ దారులను ఈకేవైసీ చేయించుకోవాలని సూచించడంతో ఇండియన్ గ్యాస్ కార్యాలయానికి వచ్చిన వినియోగ దారులు తరలివచ్చరన్నారు. నిర్వహకులు ఇదే అదునుగా చేసుకోని ఈకేవైస్ నమోదు పేరుతో రూ. 220 వసూలు చేయడం కాకుండా సిలిండర్ పైపు తీసుకోవాలని మరో రూ. 250లను అదనంగా వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ ఈకేవైస్ ఉచితంగా చేయమని ఏజెన్సీలకు సూచించినప్పటికి నిర్వహకులు అక్రమంగా వసూలు చేస్తూ వినియోగదారులైన నిరుపేదలను దోచుకోవడిన్ని ఖండిస్తూ చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లయ్ అధికారులు డిమాండ్ చేశారు. వీరివేంటా పాటు గ్యాసా వినియోగ దారులు, మహిళలు ఉన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

- రూ. 2,65 లక్షల విలువైన గంజాయి.. 40 గ్రాముల చరాస్ పట్టివేత
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రఘు చందర్

గొల్లపల్లి, ఫిబ్రవరి 17 : గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ చౌరస్తాలో జగిత్యాల-ధర్మారం ప్రధాన రహదారిపై బైక్‌పై గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు తప్పించుకున్నారు. నిందితుల వద్ద రూ. 2.65 లక్షల విలువైన గంజాయితో పాటు 40 గ్రాముల చరాస్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం గొల్లపల్లి పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రఘు చందర్, సీఐ రాంనర్సింహ్మారెడ్డి, ఎస్సై చిర్ర సతీష్ కుమార్ నిందితులను ప్రవేశ పెట్టి, కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్బంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి తరలింపు, వాడకంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్సై చిర్ర సతీష్ కుమార్‌తో పాటు పోలీసు సిబ్బందితో ప్రత్యేక టీంను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ చౌరస్తాలో ప్రత్యేక టీం వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో జగిత్యాల రూరల్ మండలం బాలే పల్లి గ్రామానికి చెందిన మారంపల్లి లక్ష్మన్ (20), గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన దొమ్మాటి కార్తీక్ (21) అనే ఇద్దరు యువకులు టీఎస్ 11 ఈ ఎస్ 8312 అనే బైక్‌పై శుక్రవారం సాయంత్రం అనుమానస్పదంగా కనిపించడంతో పోలీసులు సోదా చేశారు. వారి వద్ద ఉన్న బ్యాగ్‌లో రూ. 2.65 లక్షల విలు వైన 13.24 కిలోల గంజాయితో పాటు 40 గ్రాముల చరాస్ లభ్యమైంది. దీంతో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని వారిని విచారించగా, గంజాయి సేవించడంతో పాటు గంజాయిని ఇతర ప్రాంతాల నుంచి తెచ్చి విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. తమ మిత్రుడైన పెగడపల్లి మండలానికి చెందిన అజయ్‌ను సంప్రదించారు. అజయ్ ఒడిస్సా రాష్ట్రానికి చెందిన నూకరాజు అనే వ్యక్తి గంజాయిని తక్కువ ధరకు సరఫరా చేస్తాడని, అతడి వద్ద మనం కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్మాలనుకున్నారు. ఈ నెల 14న ఇద్దరు నిందితులు బైక్‌పై ఒడిస్సాకు బయలుదేరి అక్కడ నూకరాజును కలుసుకున్నారు. నూకరాజుకు రూ. 15 వేల నగదుతో పాటు సెల్ ఫోన్ ఇవ్వగా బదులుగా 13.24 కిలోల గంజాయితో పాటు 40 గ్రాముల చరాస్‌ను ఇద్దరు యువకులకు అప్పగించాడు. ఈ నెల 16న గొల్లపల్లికి చేరుకున్న క్రమంలో చిల్వాకోడూర్ చౌరస్తాలో వాహనాల తనిఖీల్లో నిందితులను పోలీసులు పట్టుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద గంజాయి, చరాస్‌తో పాటు రెండు సెల్ ఫోన్లు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ముఠా సభ్యుల్లో ఇద్దరైన నూకరాజు, అజయ్ పరారీలో ఉండగా లక్ష్మన్, కార్తీక్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గంజాయి ముఠా గుట్టురట్టు చేసిన డీఎస్పీ రఘు చందర్ ను, ధర్మపురి సీఐ రాంనర్సింహ్మా రెడ్డిని, ఎస్సై చిర్ర సతీష్ కుమార్‌ను, సిబ్బంది వేణు, లక్ష్మన్, ఎండీ. వాలీం, హోం గార్డు శ్రీనివాస్‌లను ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ప్రత్యేకంగా అభినందించారు.



నిందితుల అరెస్ట్ చూపించి వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

NEW SOFA MANUFACTURE

★ SOFA SALES & REPAIR, VELVET CLOTH, REXINE FOAM, PU&EPE FOAM AND HOSPITAL MATTRESS AVAILABLE. FANCY REXINE HOUSE, SIKHWADI, KNR. 98492 62752, 90008 88703

AJK-185608

కావలెను

కరీంనగర్ పట్టణంలోని మెడికల్ ఎజెన్సీలో పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను. అర్హత : 7th to 10th క్లాస్ సంప్ర : 98492 26222

AJK- 158895

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను

వేములవాడ, హుజురాబాద్, మానకొండూర్, బావుపేట, కొత్తపల్లి ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 12,000/-, (ఫ్రీ రూం + భోజనం). సెల్ : 9346479856, 88859 17101

AJK- 185604

HOUSE FOR SALE

కరీంనగర్ అపోలోరిచ్ హాస్పిటల్ ఎదురుగా విద్యారణ్యపురి రోడ్ నెం. 3లో 163 చ.గ. బిల్డింగ్ అమ్మబడును. సెల్ : 8885608560

AJK- 158672

పాస్‌పోర్ట్ పోయినది

బొంతల రాష్మిత తండ్రి: కొండయ్య ఇ.నెం. 1-2-121, పాతబజార్, కరీంనగర్, అను నా యొక్క పాస్‌పోర్ట్ నెం.W3226388 గలది JBS సికింద్రాబాద్ నుండి కరీంనగర్ బస్టాండ్‌కు ప్రయాణం చేస్తుండగా పోయినది. దొరికినవారు పై అడ్రస్‌లో సంప్ర :సెల్ : 82975 65489

AJK-158899

పాస్‌పోర్ట్ పోయినది

మొహమ్మద్ సలీం తండ్రి: మొహమ్మద్ అంకూస్ ఇ.నెం. 2-7-828, ముఖరంపుర, కరీంనగర్ నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది. నెం.Q342826 దొరికినవారు తెలుపగలరు. సెల్ : 89782 53744

AJK-14965

16గుంటల ప్లాటు అమ్మబడును

KNR ప్రతిమ హాస్పిటల్‌కు 4కి.మీ. దూరంలోని ఫకీర్‌పేటలో నార్త్‌ఫేస్ 16గుంటలు మొత్తం 50 లక్షలకు అమ్మబడును. సంప్ర: ఖాజా అఫ్రోజుద్దీన్, సెల్: 9618337209

AJH-14937

ప్లాట్లు అమ్మబడును

KNR కిసాన్‌నగర్‌లో మైత్రి కన్వెన్షన్ దగ్గర రోడ్ నెం. 19లో 6గుంటల W/F ప్లాటు విడిగా లేదా మొత్తంగా తక్కువ ధరలో అమ్మబడును & KNR కోటిగర్ తీగల బ్రిడ్జ్ దగ్గర 2,3,5 గుంటల ప్లాట్ల నుండి 2 నుండి 3 ఎకరాల వరకు అమ్మబడును. & KNR బొమ్మకల్ బైపాస్ రోడ్‌లో లారీ అసోసియేషన్ వెనుక, V కన్వెన్షన్ ప్రక్కన N/F 30 గుంటలు ఏక మొత్తంగా /విడిగా అమ్మబడును. ఖాజా అఫ్రోజుద్దీన్, సెల్: 9618337209

AJK- 14938

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 99854 10640

జగిత్యాల :- సెల్: 99854 11262

మెట్‌పల్లి :- సెల్: 70131 42966

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063

పెద్దపల్లి :- 95509 00238

అత్తింటి ఎదుట తోడికోడళ్ల బైఠాయింపు

మానకొండూర్, ఫిబ్రవరి 17: మండలంలోని గంగిపల్లిలో ప్రేమించి, పెళ్లి చేసుకుని మోసం చేశాడని ఆరోపిస్తూ అత్తింటి ఎదుట శనివారం బైఠాయించారు. బాధిత మహిళలు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన గొడిశాల రమేశ్, గొడిశాల వెంకటేశ్ ఇద్దరు అన్నదమ్ములు. రమేశ్ అదే గ్రామానికి చెందిన చంద్రకళ అనే యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కొంత కాలం తరువాత చంద్రకళ మరో చోట ఉంటోంది. ఈ నేపథ్యంలో రమేశ్ మరో యువతిని పెళ్లి చేసుకుని ఊర్లోనే కాపురం పెట్టాడారు. అతని తమ్ముడు గొడిశాల వెంకటేశ్ హైదరాబాద్‌లో ఓ ప్రయివేట్ కంపెనీలో ఉద్యోగం చేసేవాడు. ఆ సమయంలో హైదరాబాద్‌లో స్థిరపడిన కర్ణాటకకు చెందిన రాధికతో పరిచయం ఏర్పడింది. రాధికకు ముందే పెళ్లి అయి ఒక కుమారుడు ఉన్నాడు. కాగా రాధికకు భర్త చనిపోయాడు. రాధికకు, వెంకటేశ్‌కు ఏర్పడిన పరిచయం పెళ్లికి దారి తీసింది. కొంత కాలం రాధికతో ఉన్న వెంకటేశ్ గంగిపల్లికి వచ్చి మరో యువతిని పెళ్లి చేసుకుని ఇక్కడే ఉంటున్నాడు. వెంకటేశ్ తన దగ్గరికి రాకపోవడంతో రాధిక అతడి విషయంపై ఆరా తీయగా మరో పెళ్లి చేసుకున్న విషయం తెలిసింది. దీంతో శనివారం ఆమె గ్రామానికి చేరుకుని తనకు న్యాయం చేయాలని వెంకటేశ్ ఇంటి ఎదుట బైఠాయించింది. విషయం తెలుసుకున్న రమేశ్ మొదటి భార్య చంద్రకళ సైతం రాధికతో పాటు బైఠాయించింది. చంద్రకళ ఇంటిముందు బైఠాయించిందన్న విషయం తెలుసుకున్న రమేశ్ ఆమెకు ఫోను చేయడంతో చంద్రకళ వెళ్లిపోయింది. ఇంటిముందు రాధిక ఒక్కతే ఉండడంతో వెంకటేశ్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు దాడి చేసి గాయపరిచినట్లు బాధితురాలు వాపోయింది. సమాచారం తెలుసుకున్న ఎస్సై శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చేరుకొని వెంకటేశ్ కుటుంబసభ్యులను స్టేషన్‌కు పిలిపించి న్యాయం చేస్తామని చెప్పి రాధికను తీసుకెళ్లారు. రాధిక ఫిర్యాదు మేరకు వెంకటేశ్‌తో పాటు అతడి అన్న, తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మల్యాల, ఫిబ్రవరి 17: కరీంనగర్-జగిత్యాల మార్గంలోని కొండగట్టు మారుతీ టౌన్‌షిప్ వద్ద శనివారం కారు-బైక్ ఢీ కొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టౌన్ షిప్ సమీపంలో జగిత్యాల వైపు నుంచి స్విఫ్ట్ కారుతో పాటు కొడిమ్యాల మండలం అప్పారావుపేటకు చెందిన గరిగంటి శ్రీనివాస్(40) అనే వ్యక్తి ద్విచక్రవాహనం ప్రమాదవశత్తూ ఢీకొన్నాయి. దీంతో అతను కింద పడగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన శ్రీనివాస్‌ను 108లో జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో మృతి చెందాడు. శ్రీనివాస్ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రహీం తెలిపారు.

ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత


కథలాపూర్, ఫిబ్రవరి 17: మండలంలోని గంభీర్‌పూర్ శివారులోని వాగులో నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టుకున్నామని ఎస్సై నవీన్ తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నామన్నారు. కేసు నమోదు చేశామని తెలిపారు. వాగుల్లోంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

A VI ANAND FANTASY
From the Director of
SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SRI VIJAYA FILMS

SUPER HIT నేడే చూడండి



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
BHAVANI FILMS 9848028739

విజయవంతమైన 2వ వారం
BLASTING BLOCKBUSTER



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.15,6.00,9.15
GLOBAL CINEMAS LLP

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



GEETHA FILM DISTRIBUTERS

నేడే చూడండి



GLOBAL CINEMAS LLP

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల
A Real story Coming Ur Favarite Screens



SRI VEERA BHADRA FILM DISTRIBUTORS RELEASE

నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
SRIMATHA CREATIONS RELEASE 9396820630

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



CONTACT NO: 6309706910

రేవంత్.. సంకుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

» బీసీల గురించి రాహుల్ మాట్లాడడం విడ్డూరం: కవిత



హైదరాబాద్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఏర్పాటు తర్వాత చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే(ఎస్‌కేఎస్) వివరాలు ఒకే కుటుంబం దగ్గర ఉన్నాయంటూ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం తగదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఇకనైనా సంకుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. 2011లో యూపీఏ ప్రభుత్వం రూ.4,500 కోట్ల ఖర్చుతో దేశవ్యాప్తంగా కులగణన చేసినా, నివేదిక మాత్రం బయటపెట్టలేదని దుయ్యబట్టారు. ఆ వివరాలను గాంధీ కుటుంబం దాచిపెట్టుకుందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇప్పుడు బీసీల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి బీసీల వ్యతిరేకి అని, గతంలో పార్లమెంట్‌లోనే రాజీవ్‌గాంధీ బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడారని ఆరోపించారు. తలా తోకా లేకుండా ప్రవేశపెట్టిన తీర్మానంతో కులగణన ఎలా చేస్తారని నిలదీశారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు ఉంటుందన్న ఊహాగానాలపై అడిగిన ప్రశ్నకు కవిత ఆచితూచి స్పందించారు. పొత్తు అంశం గురించి చెప్పేంత స్థాయి తనది కాదని పేర్కొన్నారు.

రవాణా శాఖలో భారీగా బదిలీలు

» ఏడుగురు డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌లు, 23 మంది ఆర్టీఓలు, 150 మంది ఎంవీఐల బదిలీ

రవాణా శాఖలో ఏళ్ల తరబడి నుంచి ఒకే ప్రాంతంలో పనిచేస్తున్న పలువురు రవాణాశాఖ అధికారులు(ఆర్టీఓ), ఎంవీఐలను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. రాజకీయ పైరవీలతో పని చేయాల్సిన కేంద్రానికి బదులుగా లాభదాయకమైన చెక్‌పోస్టుల్లో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌లు, సహాయ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌ల డిప్యూటేషన్‌లను గతవారం ప్రభుత్వం రద్దు చేసింది. తాజాగా రవాణా శాఖలో పూర్తి స్థాయిలో ప్రభుత్వం బదిలీలతో ప్రక్షాళన ప్రారంభించింది. మొట్టమొదటి సారిగా ప్రతీ అధికారి బదిలీ కోసం ప్రత్యేక జీవోను విడుదల చేసింది. ఏడుగురు డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌లు, 23 మంది ఆర్టీఓలు, 150 మంది ఎంవీఐలను బదిలీ చేసింది.

గొర్రెల కొనుగోళ్ల బిల్లుల చెల్లింపులో మోసం!

» దర్యాప్తులో దూకుడు పెంచిన ఏసీబీ

» ఏపీ రైతుల స్టేట్‌మెంట్ రికార్డు

ఆంధ్రప్రదేశ్ రైతుల నుంచి గొర్రెల యూనిట్లు కొనుగోలు చేసి వారికి బిల్లులు చెల్లించకుండా దారి మళ్లించిన కేసు దర్యాప్తులో ఏసీబీ దూకుడు పెంచింది. ఎనిమిది మంది రైతులను శనివారం విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేసింది. ఏపీకి చెందిన 18 మంది రైతుల నుంచి కొనుగోలు చేసిన 133 యూనిట్ల గొర్రెలకు సంబంధించి రూ.2.8 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే ఎంతకీ తమ బిల్లు చెల్లింపుకాకపోవడంతో రైతులు పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఆరా తీయగా బిల్లులు మంజూరైనట్లు తెలిసింది. తమ పేరుతో వేరొకరు బిల్లులు తీసుకున్నట్లు తెలియడంతో తాము మోసపోయినట్టు గుర్తించిన బాధితులు గత డిసెంబరులో సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ వద్ద కొన్న గొర్రెల యూనిట్లకు డబ్బులు చెల్లించలేదని కాంట్రాక్టర్‌తోపాటు పశుసంవర్ధక శాఖ అధికారులపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఈ కేసు ఆధారంగా అవినీతి కోణంలో ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. 8 మంది ఏపీ రైతులను విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. కాంట్రాక్టర్ మోహినుద్దీన్, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు రవి కుమార్, కేశవసాయిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

కాంగ్రెస్ గూటికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం?



ఖమ్మం, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు త్వరలోనే కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు హైదరాబాద్‌లో చర్చలు జరిగినట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ నియోకవర్గాలుండగా.. భద్రాచలంలో మాత్రమే బీఆర్ఎస్ విజయం సాధించింది. గతంలో బీఆర్ఎస్‌లోనే ఉన్న తెల్లం వెంకట్రావు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రస్తుత రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. అయితే భద్రాచలంలో కాంగ్రెస్ నుంచి అప్పటికి సిటింగ్ ఎమ్మెల్యేగా పొదెం వీరయ్య ఉండడంతో తెల్లంకు టికెట్ విషయంలో భరోసా లభించలేదు. అదే సమయంలో బీఆర్ఎస్ నుంచి టికెట్ ఆఫర్ రావడంతో వెంకట్రావు మళ్లీ బీఆర్ఎస్ గూటికి చేరారు. జిల్లాకు చెందిన మంత్రి పొంగులేటి అనుచరుడిగా ఉన్న వెంకట్రావు అసెంబ్లీ ఎన్నికల తర్వాత వెంటనే కాంగ్రెస్‌లో చేరతారని ప్రచారం జరగగా.. ఆయన కొట్టిపారేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి రూ.10కోట్లు నిధులు కేటాయించింది. ఆ నిధుల వినియోగంపై జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులకు అధికారం కల్పించింది. దీనికితోడు త్వరలో మార్కెట్ కమిటీలతో పాటు పలు నియామక కమిటీలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. ఈ నేపథ్యంలోనే తెల్లం కాంగ్రెస్ గూటికి చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్టు తెలిసింది. జిల్లా మంత్రి పొంగులేటితో పాటు మరో రాష్ట్ర మంత్రితో మంతనాలు సాగించి పార్టీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందే వెంకట్రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునే అవకాశం ఉందని సమాచారం. అయితే తెల్లం వర్గీయులు మాత్రం తమ ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోనే ఉంటారని, కాంగ్రెస్‌లో చేరే అవకాశం లేదని చెబుతున్నారు.

సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన ఎస్సై

వీడియో వైరల్ కావడంతో ప్రశంసల వెల్లువ



బాధితుడికి సీపీఆర్ చేస్తున్న ఎస్సై మైబెల్లి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి) : కుటుంబ సమస్యలతో వేదనకు గురైన ఓ వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. సమాచారం అందుకున్న ఎస్సై హుటాహుటిన అక్కడికి చేరుకొని బాధితుడికి సీపీఆర్ చేయడంతో అతను ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బెంగాల్‌కు చెందిన సంతోష్ ముఖర్జీ(38) ఇబ్రహీంపట్నంలోని బీఈఎల్ కన్‌స్ట్రక్షన్ సంస్థలో కూలి పని చేస్తున్నాడు. కుటుంబ సమస్యలతో మానసిక వేదనకు గురైన సంతోష్. శనివారం ఉన్నట్టుండి తాను పనిచేసే సంస్థ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతం వైపు వెళ్లాడు. గమనించిన తోటి కూలీలు పోలీసు వాహనంలో అటుగా వచ్చిన ఎస్సై మైబెల్లికి సమాచారమిచ్చారు. వెంటనే స్పందించిన ఎస్సై చుట్టుపక్కల వెతకగా... సంతోష్ చెట్టుకు ఉరేసుకుని కనిపించాడు. కిందకి దింపి చూసి శ్వాస ఆడటం లేదని తెలిసి సీపీఆర్ చేశారు. కొద్దిసేపటికి బాధితుడు స్పృహలోకి రావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడు. కాగా, బాధితుడికి ఎస్సై మైబెల్లి సీపీఆర్ చేస్తున్న వీడియో వైరల్ కావడంతో ఆయన చేసిన పనికి సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

పాల్గొన్న ముఖ్య నేతలు, బీఆర్ఎస్ శ్రేణులు.. ఆటో డ్రైవర్లకు ప్రమాదబీమా పత్రాలు అందజేసిన కేటీఆర్

» 'అతనే ఒక చరిత్ర' పేరిట కేసీఆర్‌పై డాక్యుమెంటరీ ప్రదర్శన

» కేసీఆర్‌కు గవర్నర్, సీఎం రేవంత్, హరీశ్, కేటీఆర్, కవిత శుభాకాంక్షలు



ఆటో డ్రైవర్లకు చెక్కులు అందజేస్తున్న కేటీఆర్

హైదరాబాద్/జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 70 కిలోల కేక్‌ను కట్‌చేశారు. అంతకుముందు బీఆర్ఎస్ నేతలతో కలిసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా పలువురు ఆటో డ్రైవర్లకు రూ.1లక్ష కవరేజీతో కూడిన ప్రమాదబీమా పత్రాలను అందజేశారు. అదేవిధంగా దివ్యాంగులకు వీల్ చైర్లను పంపిణీ చేశారు. రాజకీయం, తెలంగాణ ఉద్యమ నేపథ్యం, కేసీఆర్ జీవితంలోని ముఖ్యమైన సందర్భాలపై 'అతనే ఒక చరిత్ర' పేరిట సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు. కేసీఆర్ ఆమరణ దీక్ష విశేషాలను వివరించేలా ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ప్రమాదవశాత్తు మరణించిన 70 మంది బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు ప్రమాద బీమా కింద ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను మాజీ మంత్రులు తలసాని, మహమూద్ అలీ అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీలు కె.కేశవరావు, బడుగుల లింగయ్య యాదవ్, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, మాజీ మంత్రులు మహమూద్‌అలీ, తలసాని, నిరంజన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్ గౌడ్, పలువురు పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. కాగా, కేసీఆర్‌కు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆమె శుభాకాంక్షలు తెలుపుతూ రాసిన లేఖను, పుష్పగుచ్ఛాన్ని గవర్నర్ కార్యాలయ ప్రతినిధి ఒకరు తెలంగాణ భవన్‌లో అందజేశారు. కేసీఆర్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ స్థాపికుడు, స్వరాష్ట్ర సాధకుడు అని ట్విటర్ వేదికగా కొనియాడారు. కేసీఆర్‌కు జనసేన అధినేత పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పోరాట పటిమతో అంచలంచెలుగా ఎదిగిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు.

కేసీఆర్ ప్రతిపక్ష నేత పాత్రను సమర్థంగా పోషించాలి: రేవంత్

అసెంబ్లీ వేదికగా మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "40 ఏళ్ల కేంద్ర, రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ పాత్ర పోషించిన కేసీఆర్.. తెలంగాణ పునర్‌నిర్మాణంలో ప్రతిపక్ష నాయకుడి పాత్రను సమర్థంగా పోషించాలి. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి' సీఎం రేవంత్ ఆకాంక్షించారు.

ఎర్రవల్లిలో ఆయుష్య హోమం

కేసీఆర్ 70వ జన్మదినం సందర్భంగా శనివారం ఆయన దత్తత గ్రామమైన సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలో మాజీ సర్పంచ్ భాగ్యబాల్‌రాజు ఆధ్వర్యంలో ఆయుష్య హోమం నిర్వహించారు. ఉదయం రంగనాయకస్వామి ఆలయంలో కేసీఆర్ పేరున అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. మరోవైపు.. కేసీఆర్ తన జన్మదిన వేడుకలను ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో నిరాడంబరంగా జరుపుకొన్నారు. శనివారం ఉదయం మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రానికి వచ్చి కేసీఆర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డిపై అవిశ్వాసం

» కాంగ్రెస్‌లో చేరిన మరుసటి రోజే బీఆర్ఎస్ ప్రతిపాదన

» వికారాబాద్ అదనపు కలెక్టర్‌కు తీర్మాన ప్రతి అందజేత

వికారాబాద్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతామహేందర్‌రెడ్డిపై బీఆర్ఎస్ జడ్పీటీసీ సభ్యులు అవిశ్వాసం ప్రకటించారు. మొత్తం 12 మంది జడ్పీటీసీలు చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం ప్రకటిస్తూ సంతకాలు చేసిన తీర్మాన పత్రాన్ని శనివారం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు అందజేశారు. కాంగ్రెస్‌లో చేరిన మరుసటి రోజే వ్యూహాత్మకంగా వికారాబాద్, తాండూరు మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జడ్పీటీసీలు సునీతపై అవిశ్వాసం ప్రకటించారు. ఈ తీర్మానంపై బీఆర్ఎస్ జడ్పీటీసీలు జడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్(మోమిన్‌పేట), కె.నాగిరెడ్డి(దోమ), కె.మహిపాల్(దౌల్తాబాద్), ఎం.మేఘమాల(పూడూరు), కె.సుజాత (ధారూరు), కె.జయమ్మ(నవాబుపేట), నాగరాణి(కొడంగల్), హరిప్రియ(పరిగి), మంజుల(తాండూరు), ప్రమోదిని(వికారాబాద్), పి.మధుకర్(మర్పల్లి), కె.రాందాస్(కులకచర్ల) సంతకాలు చేశారు. అవిశ్వాస తీర్మానం అందజేసిన 15 రోజుల్లో అధికారులు నోటీసులు జారీ చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ అంశంలో అధికారులు ఏ విధంగా వ్యవహరించనున్నారన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం వికారాబాద్ జిల్లా పరిషత్‌లో బీఆర్ఎస్‌కు 14మంది సభ్యులు ఉండగా, కాంగ్రెస్‌కు నలుగురు సభ్యులు ఉన్నారు. కాంగ్రెస్‌లో చేరిన సునీతా మహేందర్‌రెడ్డి బేషరతుగా చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేయాలని జడ్పీ వైస్ చైర్‌పర్సన్ బైండ్ల విజయ్‌కుమార్ డిమాండ్‌చేశారు. రాజీనామా చేయకుండానే ఆమె పార్టీ మారడాన్ని ఖండిస్తూ అవిశ్వాసం ప్రకటించామన్నారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి సైతం తన పదవికి రాజీనామా చేసిన తర్వాతే కాంగ్రెస్‌లో చేరాలని సూచించారు. బీఆర్ఎస్‌లో చేరినప్పుడు ఏమి ఆశించి వచ్చారో... అదే ఆశించి ఇప్పుడు కాంగ్రెస్‌లోకి వెళ్లారని విమర్శించారు. పట్నం దంపతులకు పదవీ వ్యామోహమే తప్ప.. ప్రజలపై ప్రేమ లేదని దుయ్యబట్టారు.

యాదాద్రి ఆలయంలో బ్రేక్ దర్శనం అమలు తీరుపై పరిశీలన

వేములవాడ, ఫిబ్రవరి 17: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో వీఐపీ బ్రేక్ దర్శనం అమలు సాధ్యాసాధ్యాలపై అధికా రులు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో క్షేత్ర స్థాయి పరిశీలన జరిపారు. తిరుమల, యాదాద్రి ఆల యాల తరహాలో రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానం లోనూ బ్రేక్ దర్శనం సౌకర్యం కల్పించేందుకు అవస రమైన చర్యలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇటీవల సూచించారు. ఈ మేరకు రాజన్న ఆలయ ఏఈవో బి.శ్రీనివాస్, ప్రొటోకాల్ పర్యవేక్షకులు శ్రీరాములు, నాగుల మహేష్, ఇంజనీరింగ్ అధికారి నాగ రాజు శనివారం యాదాద్రి వెళ్లి అక్కడ వీఐపీ బ్రేక్ దర్శనాల విధి విధానాలను ప రిశీలించారు. ఈ సందర్భంగా యాదాద్రి ఆలయ ప్రొటో కాల్ అధికారులు ఏఈవో రామ్మోహన్, పర్యవేక్షకుడు రాజన్ బాబు వీఐపీ బ్రేక్ దర్శనం కోసం తీసుకుంటున్న చర్యలు, అమలుతీరును వివరించారు. ఉదయం 9 నుంచి 10 వరకు, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు 1500 మంది చొప్పున రోజుకు మొత్తం మూడు వేల మందికి వీఐపీ బ్రేక్ దర్శన సౌకర్యం కల్పిస్తున్నామని, వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్ రుసుము కింద 300 రూపాయలు వసూలు చేస్తున్నట్లు వివరించారు.



యాదాద్రి ఆలయ అధికారులతో చర్చిస్తున్న సిబ్బంది

కొండగట్టులో భక్తుల సందడి

మల్యాల, ఫిబ్రవరి 17: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానం శనివారం భక్తులతో కిటకిటలాడింది. వేలాదిగా భక్తులు వేకువ జాము నుంచే స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. భక్తులు ఆలయంలో అంజన్నను దర్శించుకున్న అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారికీ మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీ రోజంతా నిరంతరంగా కొనసాగింది. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు, పోలీసులు పర్యవేక్షించారు.



క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

రవాణా శాఖలో అధికారుల బదిలీలు

తిమ్మాపూర్, ఫిబ్రవరి17: తెలంగాణ ప్రభుత్వం రవాణా శాఖలో భారీగా బదిలీలను చేపట్టింది. డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ల(డీటీసీ) నుంచి రీజినల్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్లు(ఆర్‌టీవో), మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టరు (ఎంవీఐ), అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పె క్టర్ల(ఏఎంవీఐ)ల వరకు బదిలీ అయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బదిలిలు ఇలా ఉన్నాయి. ఈ బదిలీ ల్లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి డీటీసీగా ఉన్న మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్‌ను రంగారెడ్డి జిల్లాకు బదిలీ చేశారు. వరంగల్ డీటీసీ పి పురుషోత్తం ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీటీసీగా బదిలీ ఆయ్యారు.

● కరీంనగర్ జిల్లా రవాణా కార్యాలయం నుంచి బదిలీఅయిన వారిలో ఆర్‌నాగలక్ష్మి(ఎంవీఐలు) కామారెడ్డికి, ఎం.శ్రీనివాస్(ఎంవీఐ)జగిత్యాల జిల్లా కోరుట్లకు, ఠాకుర్ ఈశ్వర్‌సింగ్(ఎంవీఐ) నిర్మల్‌కు, బి.రజినిదేవి (ఏఎంవీఐ), రాజన్న సిరిసిల్లకు బదిలీ అయ్యారు. కాగా టి రవికుమార్(ఎంవీఐ) అదిలాబాద్, కె.వేణు(ఎంవీఐ), హనుమకొండ, బి.శ్రీకాంత్ చక్రవర్తి(ఎంవీఐ) కుమరం ఆసిఫాబాద్, స్రవంతి(ఏఎంవీఐ), హనుమకొండ నుంచి కరీంనగర్ జిల్లాకు బదిలీపై వచ్చారు.

● రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ కార్యలయం నుంచి వై కొండల్‌రావు (ఆర్‌టివో) హుస్నాబాద్‌కు, ఏ.కిషోర్ చంద్రారెడ్డి(ఎంవీఐ) మంచిర్యాల, టి విజయ్‌కుమార్(ఏఎంవీఐ)అదిలాబద్‌కు బదిలీ ఆయ్యారు. వి లక్ష్మణ్(ఎంవీఐ)సిద్దిపేట జిల్లా శోభాన్ బాబు(ఎంవీఐ) బోధన్ నుంచి రాజన్న సిరిసిల్లకు బదిలీ అయ్యారు.

● జగిత్యాల జిల్లా నుంచి సీహెచ్ రంజీత్ కుమార్ (ఎంవీఐ) మంచిర్యాలకు, వెంకటరమణ(ఎంవీఐ) కొత్తగూడెంకు, షేక్ ఖాసీమ్ సహెబ్(ఏఎంవీ) మంచి ర్యాలకు బదిలీ అయ్యారు. శ్రీనివాస్(ఎంవీఐ)కోరుట్ల, వెంకన్న (ఎంవీఐ)మహబుబాబాద్, సీహెచ్ రామా రావు(ఏఎంవీఐ)అదిలాబాద్ నుంచి జగిత్యాలకు బదిలీ అయ్యారు.

● పెద్దపల్లి జిల్లా నుంచి ఆఫ్రిన్ సిద్దిఖి(ఎంవీఐ) ఖమ్మంకు, సిరాజ్ ఉర్ రహ్మాన్ (ఏఎంవీఐ), ములుగు జిల్లాకు, అలే శ్రీనివాస్ అదిలాబాద్‌కు బదిలీ అయ్యారు. ఉమార్ ఫారుఖ్(ఏఎంవీఐ) పాల్వాంచ చెక్ పోస్ట్ బద్రాది కొత్త గూడెంకు బదిలీ కాగా పి రంగారావు (ఎంవీఐ) వరంగల్ నుంచి శివ స్వప్న(ఎంవీఐ) నిర్మల్ నుంచి, బి శ్రీనివాస్(ఏఎంవీఐ) భూపాలపల్లి జయశంకర్ నుంచి పెద్దపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు.

హైనా దాడిలో లేగదూడ మృతి

చిగురుమామిడి, ఫిబ్రవరి 17: మండంలోని నవాబుపేటలో మర్రి శ్రీనివాస్ అనే రైతు లేగదూడపై హైనా దాడి చేయడంతో తీవ్ర గాయాలై మృతి చెందింది. శ్రీనివాస్ పశువులను బావి వద్దనే కట్టి వేస్తాడు. శనివారం ఉదయం బావి వద్దకు వెళ్లి చూడగా లేగ దూడ మృతి చెంది ఉందని రైతు తెలిపాడు.

పెళ్లెప్పుడవుతుంది.. పిల్ల ఏడ దొరుకుతుంది

సండే స్పెషల్

వధువుల కోసం యువకులు, తల్లిదండ్రుల వేట

● అన్ని రకాలుగా స్థిరపడ్డా కుదరని పెళ్లి సంబంధాలు

● గ్రామాల్లో, పట్టణాల్లోనూ ఇదే పరిస్థితి

● పెరుగుతున్న పెళ్లికాని ప్రసాదులు

'మా వోడు హైదరాబాద్‌లో జాబ్ చేస్తున్నడు.. నెలకు లక్షన్నర వరకు సంపాదిస్తున్నడు.. పిల్లనికి ఎటువంటి అలవాట్లు లేవు.. ఐదేండ్లయింది.. పిల్లను చూడవట్టి.. ఎంత చూసినా సంబంధం ఖాయం అయితలేదు.. పెండ్లి సంబంధాలు చూసేటోళ్లకు చెప్పినం.. చుట్టాలకు చెప్పి ఉంచినం.. చూస్తుండగనే 30 ఏండ్లు దాటినయి.. నెత్తిమీద ఎంట్రుకలు ఊడి పోతున్నయి.. ముందు కట్నం.. గిట్నం అని అన్నం.. తరువాత పెళ్లి చేసి ఇస్తే చాలన్నం.. ఇప్పుడయితే మేమే అన్ని ఖర్చులు పెట్టుకుంటం అంటున్నం.. అయినా పిల్ల దొరకుత లేదు.. వాని ఎక్కడ రాసి పెట్టి ఉందో'.. ఇదీ పెళ్లికాని యువకుల తల్లిదండ్రుల ఆవేదన. రోజురోజుకు పెళ్లికాని యువకుల సంఖ్య పెరిగిపోతోంది. ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా సంబంధాలు కుదరకపోవడంతో యువకులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

■ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

గతంలో కన్యాశుల్కం ఇచ్చి వివాహాలు చేసుకునేవారు. తరువాత వరకట్నం మొదలైంది. సాంప్రదాయంగా ప్రారంభమైన ఈ పద్ధతి ఆడపిల్లల తల్లిదండ్రులకు భారంగా మారింది. ఇప్పడు పరిస్థితి మారింది. రానురాను ఆడపిల్లల సంఖ్య తగ్గుతుండడంతో వధువులకు డిమాండ్ పెరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వెయ్యి మంది పురుషులకు 942 మంది నిష్పత్తిలో మహిళలు ఉన్నారు.

● వధువుల కోసం ప్రయత్నాలు

జీవితాంతం ఆనందమయంగా గడపాలని అందరు కోరుకుంటారు. అదే క్రమంలో యువతులు చక్కని ఉద్యోగం చేసే భర్త కావాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనే జీవితంలో స్థిరపడాలనే తపనతో ఈడుదాటి పోవడంతో యువకులు వధువుల కోసం వెతుకులాడే పరిస్థితి పెరిగి పోతుంది. ఎక్కడ చూసినా ఎక్కడైనా ఆడ పిల్ల ఉంటే చెప్పండి మా వాడు బెంగుళూర్, ముంబై, పుణే సాఫ్ట్‌వేర్ రంగంలో పని చేస్తున్నాడని తల్లిదండ్రులు అడుగుతున్న తీరు తరుచూ కనిపిస్తుంది. గతంలో ఉన్న పట్టింపులకు కూడా మరిచి రాశి, నక్షత్రం, గోత్రం మేం పట్టించుకోమని, అమ్మాయి బాగుంటే చాలని అడుగుతున్న వారు కూడా ఉన్నారు.

● వ్యవసాయం చేసే వారికి ఇబ్బందులు

పెళ్లిళ్ల విషయంలో వ్యాపారాలు చేసే యువకులతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఆధారిత యువకులకు అమ్మాయిలు దొరకడం కష్టంగా మారింది. అబ్బాయి ఉన్నత చదువులు చదివి వ్యవసాయం చేస్తూ బాగా సంపాదిస్తున్నా గ్రామీణ ప్రాంతాల్లో ఉండడానికి అమ్మాయిలు ఇష్టపడడం లేదు. గ్రామాల్లో ఉండే అమ్మాయిలు పట్టణాల్లో సాఫ్ట్‌వేర్, కనీసం ప్రైవేటు రంగాల్లో పనిచేసే వారిని ఇష్టపడుతున్నారు. గతంలో వరకట్నాలు అబ్బాయిలు అడిగిన వారే పెళ్లయితే చాలని అన్ని ఖర్చులు భరించి పెళ్లి చేసుకుంటున్నారు. మరికొన్ని కుటుంబాలు కులాలను కూడా పట్టించుకోవడం లేదు. అమ్మాయి బాగుండి చదువుకుంటే అగ్రకులానికి చెందిన యువకులు సైతం కులాలు చూడకుండా పెళ్లి చేసుకుంటున్నారు.

● మారుతున్న పరిస్థితులు

గతంలో 18 ఏళ్లలోపే ఏ పని చేసినా చేయకపోయినా పెద్దలు వివాహాలు జరిపించే వారు. ఇప్పుడు మారుతున్న కాలంలో ఉన్నత చదువులు, ఆర్థికంగా స్థిరపడిన తరువాతే వివాహం చేసుకోవాలని భావిస్తుండడంతోనే 40 ఏళ్లు దాటినా పెళ్లిళ్లు కావడం లేదు. దీంతో చివరకు ఎవరైనా సరే అనుకున్నప్పటికి అమ్మాయిలు దొరకడం లేదు. యువకులతో పోల్చుకుంటే యువతుల సంఖ్య తక్కువగా ఉండడం కూడా మరో కారణం. రోజురోజుకు మ్యారేజ్ బ్యూరోలు పెరుగుతున్నాయి. మధ్యవర్తులు కమీషన్లు తీసుకుని పెళ్లిళ్లు కుదురుస్తున్నారు.

● ఇతర రాష్ట్రాలకు పరుగులు

గతంలో దగ్గరి సంబంధాలు కుదిర్చుకునే వారు. ఇప్పుడు అమ్మాయిల కోసం ఇతర రాష్ట్రాలకు సైతం వెళ్తన్నారు. తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాలే కాకుండా పొరుగున ఉన్న మహరాష్ట్ర, కర్ణాటకలో సంబంధాలు వెదుకుతున్నారు.



ఆర్థికంగా స్థిరపడ్డా అమ్మాయి దొరకడం లేదు

\- కీర్తి విజయ్



ఆర్థికంగా నిలదొక్కుకునే వరకు వివాహం చేసుకోవద్దని అనుకున్నాను. వ్యాపారంగా, ఆర్థికంగా స్థిరపడ్డాను. ఇప్పుడు అమ్మాయి దొరకడం లేదు. అమ్మాయిల సంఖ్య రోజురోజుకు తగ్గిపోవడమే కారణంగా అనుకుంటున్నాను.

భ్రూణ హత్యలు తగ్గాలి

\- అంజయ్య, న్యాయవాది, జిల్లాల బాలల సంక్షేమ సమితి చైర్మన్



ఆడపిల్లలపై వివక్ష, అపోహలు తొలగించుకోవాలి. ఆధునిక యుగంలో ఎన్నో మార్పులు వచ్చాయి. భ్రూణ హత్యల వల్ల ఆడమగ నిష్పత్తి దెబ్బతింటుంది. భ్రూణ హత్యలు తగ్గాలి. ప్రస్తుతం వెయ్యిమంది మగ పిల్లలకు 942 మంది అడపిల్లలు ఉన్నారు. ఇలాగే కొనసాగితే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతాయి.

వంద మందికి తగ్గకుండా 'ఉపాధి'లో పాల్గొనాలి

డీఆర్డీవో మదన్‌మోహన్

కొడిమ్యాల, ఫిబ్రవరి 17: ప్రతి గ్రామంలో వంద మందికి తగ్గకుండా ఉపాధి పను లకు రావాలని డీఆర్డీవో మదన్ మోహన్ అన్నారు. శనివా రం మండల పరిషత్ కార్యా లయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండ్ల మొక్కల ను, అడవిలో నాటే మొక్క లను అవసరాన్ని బట్టి గ్రామాలకు తరలించుకోవా లన్నారు. నర్సరీలలో ఖాళీ ఉన్న ప్రాంతాల్లో అదనంగా నారు తీసుకువచ్చి మొక్కలను పెంచాలన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో డీఆర్డీవోను ఎంపీడీవో స్వరూప, ఎంపీవో ప్రవీణ్, ఏపీవో సతీష్‌ను ఘనంగా సన్మానిం చారు. అంతకు ముందు నల్లగొండ గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనుల ను ఆయన పరిశీలించారు. టెక్నికల్ అసిస్టెంట్లు, పంచా యతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ధ్వజ స్తంభానికి ఇత్తడి తొడుగు ఏర్పాటు

కొడిమ్యాల, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ధ్వజ స్తంభానికి భక్తులు అందించిన ఇత్తడి తొడుగు ను ఏర్పాటు చేశారు. స్వామి వారికి సహస్ర పుష్పాభిషేకం, అష్ట దిగ్బంధన పూజ కార్యక్రమాలను పండితులు జగన్నాథం విష్ణువర్ధనాచార్యులు, ఆల య పూజారి నాగరాజు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆల య కమిటీ వారు భక్తులకు అన్నదానం నిర్వహించారు. రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ వారు తయారు చేసిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అధికా రిక వెబ్‌సైట్‌ను పండితులు జగన్నాథం విష్ణువర్ధనాచార్యులు ప్రారంభించా రు. కమిటీ సభ్యులు, పూజారి నాగరాజు రమేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆర్డీవో శ్రీనివాస్‌కు సన్మానం

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 17: మెట్‌పల్లి ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివా స్‌ను నాయకులు సన్మానించారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఆయను మర్యాద పూర్వకంగా కలిసిన ట్రెసా, టీఎన్‌జీవోఎస్ డివిజన్ నాయకులు శా లువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెసా అధ్య క్షుడు ఎండీ వకీల్, టీఎన్‌జీవోఎస్ మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు మహమూద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సురేందర్, పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది యువతి ఆత్మహత్య

మల్లాపూర్, ఫిబ్రవరి, 17: మండలంలోని రాఘవపేట గ్రామానికి చెంది న ఆలకుంట పూజ(18) అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ జీవితంపై వి రక్తి చెంది ఆత్మహత్య చేసుకుంది. శనివారం మల్లాపూర్ ఎస్సై కిరణ్‌గౌడ్, కు టుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని నిరుపేద కుటుం బానికి చెందిన ఆలకుంట నడిపిరాజం కూతురు ఆలకుంట పూజ కొంత కా లం నుంచి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతోందన్నారు. చికిత్స చేయించు కో వడానికి ఆర్థిక స్థోమత లేక జీవితంపై విరక్తితో ఇంట్లో ఉదయం ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రెండు బోర్‌వెల్స్ ఏర్పాటు

ధర్మపురి, ఫిబ్రవరి 17: ధర్మపురి మండలంలోని తీగలధర్మారం గ్రామంలో రెండు బోర్‌వెల్స్ వేయించారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉందని ఎన్ని కలకు ముందు ప్రస్తుత ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎన్నికల్లో గెలిచిన తరువాత గ్రామం లో శ్రీ కృష్ణ గీతాశ్రమంలో, ఎస్సీ కాలనీలో రెండు బోర్‌వెల్స్ వేయిస్తామని అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హామీ ఇచ్చారు. గెలిచిన తరువాత బోర్‌వెల్స్ వేయిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు మాజీ సర్పంచ్ జంగిలి ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గందం గంగయ్య, కమలాకర్‌రావు, రాజయ్య, తిరుపతి, రవీందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయ విద్యార్థుల క్షేత్ర సందర్శన



విత్తనశుద్ధి గురించి వివరిస్తున్న విద్యార్థులు

మల్యాల, ఫిబ్రవరి 17: సిరిసిల్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు శనివా రం రామన్నపేట గ్రామంలో క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన చేశారు. గ్రామీ ణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా వరిలో విత్తనశు ద్ధిపై రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటలో తొలిదశలో ఆశించే తెగుళ్ల నుంచి కాపాడుకోవడానికి విత్తనశుద్ధి ఉప యోగపడుతుందని ఈ సందర్భం గా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రాఘ వేంద్ర, రాజవర్ధన్, వేణుమాధవ్, రాజవర్ధన్ రైతులు పాల్గొన్నారు

ఈతవనాన్ని దహనం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

రాయికల్, ఫిబ్రవరి 17: మండలంలోని మైతాపూర్ గ్రామశివారులో గల ఈత వనాన్ని దహనం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గీత పారి శ్రా మిక సహకార సంఘ సభ్యులు శనివారం జగిత్యాల ఎక్సైజ్ సీఐకి ఫిర్యా దు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈత వనాన్ని గీస్తూ జీవ నోపాధి పొందుతున్నామని మూడు రోజుల క్రితం రాయికల్‌కు చెందిన శేఖర్ అకారణంగా ఈత వనాన్ని దహనం చేసి కుండలను ధ్వంసం చేశాడని, అత డిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమం లో సంఘ అధ్యక్షుడు మహేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన కౌన్సిలర్

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 17: మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మోహన్‌ను 23వ వార్డు కౌన్సిలర్ సన్మానించారు. శనివారం పట్ట ణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శా లువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహించిన మోహన్ అదే కార్యాలయానికి కమిషన ర్‌గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వార్డులోని స మస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నా యకులు ఓజ్జెల శ్రీనివాస్, బాబు, జున్ను పాల్గొన్నారు.

విద్యార్థుల వీడ్కోలు హంగామా



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

కోరుట్ల, ఫిబ్ర వరి 17: పట్టణంలోని పోతని రాజేశ్ బాబు మెమోరియల్ (పీఆర్‌బీఎం) కళాశాలలో శనివారం విద్యార్థులకు వీడ్కోలు హంగామా జరి గింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ మాట్లాడు తూ ఇంటర్ ఎంతో కీలకమైందని జీవితాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. కార్య క్రమంలో వివిధ పా ఠశాలల కరస్పాండెంట్లు చౌకి రమేశ్, బండి మహదేవ్, ఎంఏ బారి, గంగారె డ్డి, కొండబత్తిని కృష్ణప్రసాద్, పోతని నవీన్ ఉన్నారు.

పంటల మార్పిడి, చీడ పీడల నివారణపై అవగాహన

కథలాపూర్, ఫిబ్రవరి 17 : రాజన్నసిరిసిల్ల జిల్లాలోని జిల్లెల వ్యవసాయ కళాశాలతో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు చీడపీడల నియంత్రణ, పంటల మార్పిడి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శనివారం మం డల కేంద్రంలోని రైతువేదికలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎరువుల వాడకం, పంటల ఉత్పత్తి, నూతన వ్యవసాయ విధానాల గురించి వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు ఫెమీనా, శేఖర్, సుస్మశ్రీ, వినీత, రైతులు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఉన్నారు.

ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 17:తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని జగిత్యాల బల్దియా ఇన్‌చార్జి చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ ఎస్ అధినేత చంద్రశేకర్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే నెంబర్ వన్‌గా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, నాయకులు వొళ్లెం మల్లేశం, దుమాల రాజ్ కుమార్, అల్లాల ఆనంద్ రావు, బాలె శంకర్, సంగెం మహేష్, బొడ్ల రాజు, చుక్క నవీన్, గిరి, శరత్, నగేష్, రాంమోమన్, జగన్ తదితరులు ఉన్నారు.

ధర్మపురి: మాజీ సీఎం కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని డీసీ ఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. మొదట స్థానిక శ్రీ లక్ష్మీ నర సింహస్వామి ఆలయంలో శనివారం ఆయన గోత్ర నామాల పేరట అభి షేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ నేతలు శ్రీ లక్ష్మీ నరసిం హ స్వామి ఆలయంలో పూజలు జరిపి, స్వామి వారలను వేడుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, వైస్ ఎంపీపీ గడ్డం మహిపాల్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ రాజేష్‌కుమార్, మాజీ వైస్‌చైర్మన్ సునీల్‌కు మార్, బీఆర్ఎస్ మండల, పట్టణ శాఖల అధ్యక్షులు శేఖర్ పాల్గొన్నారు.

కోరుట్ల : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, ఎంపీపీ తోట నారాయణ, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వెంకట్రావు పాల్గొన్నారు.

కథలాపూర్: మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి పలు వురికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య , వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, చీటి విద్యాసాగర్‌రావు, ఎంజీ రెడ్డి, ఆకుల నర్సయ్య, గజ్జెల స్వామి, శంకర్ ఉన్నారు.

మెట్‌పల్లి రూరల్: మండలంలోని జగ్గసాగర్ గ్రామంలోని రామాల యంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పుల్ల జగన్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్ర త్యేక పూజలు జరిపారు. శనివారం ఆలయంలో కేసీఆర్ పేరు మీద ప్ర త్యేక పూజలు చేశారు. కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ నా యకులు రాజేష్, లక్ష్మణ్‌గౌడ్, నర్సింహులు, రవి, గంగారెడ్డి, అంజయ్య, బాలరాజు, మురళి పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్‌లో శనివారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిల్ల సురేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి 150 మంది కూలీలకు స్వీట్లు పంపిణీ చేశారు.

గొల్లపల్లి : మండల కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల ను బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహిం చారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్ర భుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఎంపీపీ నక్క శంకరయ్య, వైస్ ఎంపీపీ ఆవుల సత్తయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్లు హన్మండ్లు, లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షప్రధాన కా ర్యదర్శులు రమేష్, బాబు, మండల కో-ఆర్డీనేటర్ గంగాధర్, పట్టణ శాఖ అధ్యక్షులు జలేందర్ పాల్గొన్నారు.

బుగ్గారం : బుగ్గారం మండల కేంద్రంలో శనివారం మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వ హించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాలిపల్లి మహేష్, మండల కో ఆప్షన్ సభ్యులు అ బ్దుల్ రహమన్, మాజీ మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిర్నేనేని మల్లేషం, గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం సత్తయ్య పాల్గొన్నారు.

మల్యాల: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుక లను మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మల్యాల బ్లాక్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొండపల్కుల రాంమోహన్‌రావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎం.డీ సుభాన్, మాజీ సర్పంచ్‌లు మిట్టపల్లి సుదర్శన్, తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ సాగర్‌రావు పాల్గొన్నారు.

పెగడపల్లి: మండల కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు శనివారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మం డల పార్టీ అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కరుణాకర్ రావు, వెంకన్న, శ్రీనివాస్, స్వామి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొడిమ్యాల : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు శనివారం కేక్ కట్ చే శారు. అంతక ముందు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌ డ్ శ్రీలక్ష్మీవెంకటేశ్వర ఆలయంలో కేసీఆర్ పేరున ప్రత్యేక పూజలు చే యించారు. సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణారావు, సిం గిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, ఉపాధ్యక్షుడు ప్రసాద్, ఎంపీటీసీలు లక్ష్మన్, మల్లారెడ్డి, మహేష్, కోఆప్షన్ సభ్యుడు నసీరొద్దీన్, బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, పాల్గొన్నారు.



కోరుట్లలో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు

రాయికల్: మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను రాయికల్ పట్ట ణంలో శనివారం టీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాజీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. 4, 5వ వార్డు కౌన్సిలర్లు తురగ శ్రీధర్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

బీర్‌పూర్ : మండలంలోని కొల్వాయి గ్రామంలో కేసీఆర్ జన్మదిన వే డుకలను ఘనంగా నిర్వహించారు. మండల బీఆర్ఎస్ నాయకులు కేక్ కోసి స్వీట్లు పంపిణి చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నారపాక రమేష్, యూత్ అ ధ్యక్షులు రామచంద్రం, మండల ఉపాధ్యక్షులు రామకిష్టు గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షులు సతీష్ పాల్గొన్నారు.

వెల్గటూర్: వెల్గటూర్ మండల కేంద్రంలో శనివారం మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంచంద్రం గౌడ్, వెంకటేష్, జూపాక కుమార్, రమేష్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి: కేసీఆర్‌జన్మదిన వేడుకలు పట్టణంలో బీఆర్ఎస్ నాయకు లు ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ చౌర స్తాలో బీఆర్ఎస్‌వై నియోజకవర్గం నాయకుడు ఓజ్జెల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు పుల్ల జగన్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు జరిపారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు శ్యాంప్రసాద్, ప్రణయ్ పాల్గొన్నారు.

ఎండపల్లి: మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో కేసీ ఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి, పండ్ల ను పంపిణీ చేశారు. చెంద్రారెడ్డి, ఎండీ రియాజ్, సతీష్, మల్లేశం, భా స్కర్ పాల్గొన్నారు.

మల్లాపూర్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుక లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ని ర్వహించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసినంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతిని ధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



ధర్మపురిలో కేక్ కట్ చేస్తున్న ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి



కథలాపూర్‌లో కేక్ తినిపిస్తున్న నాయకులు



మెట్‌పల్లిలో కేక్‌ను కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సమగ్ర కుల గణన హర్షణీయం

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి భార్గవ రామ్

గొల్లపల్లి, ఫిబ్రవరి 17: రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాల సమగ్ర కుల గణనను చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఓరగంటి భార్గవ రామ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల మహిపాల్ అన్నారు. శనివారం గొల్లపల్లి మండల కేంద్రంలో వారు వేర్వేరుగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బీసీ కులా ల సమగ్ర కుల గణనకు తీర్మానం ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. దీనికి ప్రత్యేక చొరవ చూపిన సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులకు, ప్రభుత్వానికి బీసీ సమాజం ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతోందన్నారు. దేశంలో 1931లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం బీసీ కుల గణన చేసిందని, స్వాతంత్ర భారతవనిలో 75 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చేపట్టలేదని, దీంతో సబ్బండ బీసీ వర్గాలు రాజకీయ పదవులకు, రాజ్యాంగ పదవులకు దూరమ య్యారని ఆరోపించారు. 93 ఏళ్ల అనంతరం బీసీ కుల గణన చేపట్టడం సాహ సోపేత నిర్ణయమని, దీనికి పూనుకున్న సీఎం రేవంత్‌రెడ్డికి, ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. బీసీ కులాల సమగ్ర కులగణను పగడ్బం దీగా, పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం మండల శాఖ అధ్యక్షుడు సిరికొండ తిరుపతి, సంఘం మండల శాఖ అధ్యక్షుడు బొంగుడపు తిరుపతి, జిల్లా కార్యదర్శి కాళ్ల రాజయ్య, నాయకులు కందుకూరి తిరుపతి, ఎలవేణి గంగయ్య, నీలం హనుమాండ్లు, తాడూరి సంజయ్, మహ్మద్ ముహసీన్, అన్వర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి భార్గవ రామ్

కుల గణనపై సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ధర్మపురి: శాసనసభలో సమగ్ర కుల గణనపై తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందడంపై ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి చిత్రపటాలకు శనివారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జాజాల రమేష్ మాట్లాడుతూ కుల గణన తీర్మానం ఆమోదం పొందడం అనేది రాష్ట్రంలో ని బీసీ వర్గాలకు వరంగా మారుతోందన్నారు.

జనాభా ప్రాతిపదికన తమకు వాటా కల్పించాలని బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఎన్నో సంత్సరాలుగా తాము చేస్తున్న డిమాండ్ నెరవేరబోతుందన్నారు. ఈ కార్య క్రమంలో గుడుమల్ల శేఖర్, పొరండ్ల శివకుమార్, పొలాస శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూళ్లు వంద శాతం పూర్తి చేయాలి

కథలాపూర్, ఫిబ్రవరి 17 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటి పన్నులు వంద శాతం పూర్తి చేయాలని ఎంపీడీఓ శంకర్ సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. హరితహారంకు సంబంధించి అవెన్యూ ప్లాంటేషన్, నిర్దేశించుకున్న పనులను సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. మార్చిలోపు నిర్ణీత బడ్జెట్‌కు అనుగుణంగా పనులు వేగవంతంగా చేపట్టాలని పేర్కొన్నారు.

మిషన్‌భగీరథ మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలి

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 17 : మెట్‌పల్లిలోని చేపట్టిన మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి అధికారులను కోరారు. శనివారం పట్టణంలోని పెద్దచెరువు సమీపంలో చేపట్టిన మిషన్ భగీరథ పైపులైన్ మరమతుల పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో లీకేజీలతో మంచి నీటి సరఫర సరిగా జరగక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నరని, వేసవి కాలం సమీపిస్తున్నందున మిషిన్ భగీరథ మరమతులను త్వరగా పూర్తి చేయాలని అధికారలను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, ముఖీం, షేక్ మొహమ్మద్, ఆడేపు రమణ, గాజ రాజారెడ్డి, అరుణ్, సురేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలను మెరుగు పర్చుకోవాలి

జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ డాక్టర్ కామాక్షిప్రసాద్

కొడిమ్యాల, ఫిబ్రవరి 17 : ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలను మరింత మె రుగు పర్చుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వి. కామాక్షిప్రసాద్ అన్నారు. మంగళవా రం మండలంలోని నాచుపల్లి జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో వారం రోజు ల పాటు నిర్వహించిన మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఫైనైట్ ఎలిమెంట్ అనాలసిస్ యూజింగ్ అన్సిస్ వర్క్ బెంచ్ వర్క్‌షాప్ ముగిసింది. ఈ ముగింపు సమావేశంలో ప్రిన్సి పాల్ మాట్లాడుతూ వర్క్‌షాప్‌లోనేర్చుకున్న మెళుకువలతో విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు.. ఇంజనీరింగ్ కళాశాల విద్యా ర్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహించేందుకు వర్క్ షాపులు దోహదపడుతా య న్నారు. డిపార్ట్‌మెంట్ ఫ్యాకల్టీ వారు వర్క్ షాపుల నిర్వహించడం పట్ల అభినం దించారు. అంతక ముందు కన్వీనర్ కందు కూరి వసంత్‌కుమార్ మాట్లాడుతూ వారం రోజుల వర్క్ షాప్‌లో తయారు చేయు విధానాలను నేర్పించామన్నారు. అంతే కాకుండా తక్కువ ఖర్చుతో అధిక పనితీరు ఉండేలా ప్రజలకు ఉపయోగ పడే వస్తువులను తయారు చేయవచ్చునన్నారు. కార్యక్రమానికి సహకరించిన రి సోర్స్ పర్సన్ సిమ్యులేషన్ ఇం జనీర్ రాజమహేంద్రను అభినందించారు. ఈ వర్క్ షాప్‌కు కోఆర్డీనేటర్‌గా బి. నర్సయ్య, కోకన్వీనర్ డాక్టర్ సురేష్ అర్జుల్లా, వి విధ విభాగాల అధిపతులు, భోదన, భోదనేతర సిబ్బంది, స్టూడెంట్ కోఆర్డీనేటర్లు అభిషేక్, జ్యోత్స్న, స్వాతి, సాగర్, మెకానికల్ ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.



రిసోర్స్ పర్సన్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్లు

సంక్షిప్త సమాచారం

ఎండపల్లి: సర్పంచ్‌గా గెలవక ముందు నీ ఆస్తి ఎం త గెలిచాక నీవు సంపాదించిన ఆస్తి ఎంతనో చెప్పాలని మండల మాజీ సర్పంచ్ మారం జెలెందర్ రెడ్డిని ఎంపీ టీసీ బషీర్ ప్రశ్నించారు. మండలంలో శనివారం ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్ గుట్టలను తవ్వుకు ని మట్టిని అమ్ముకున్నాడని ఆరోపించారు. మాజీ సర్పం చ్ అందుర్తి గంగాధర్, బుర్ర గడ్డ రవి, బుర్రగడ్డ శ్రీనివా స్, మంథని రాజయ్య, నస్పూరి మల్లేష్, దేవి రవిందర్, దేవి అనిల్, సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

కోరుట్ల: టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోటీ పరీక్షల్లో కోరుట్లకు చెందిన బెజ్జార పు మౌనిక అనే యువతి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించింది. బె జ్జారపు వేణుగోపాల్, మాధవిల కూతురు ప్రతిభ కనబరి చి ఉద్యోగం సాధించడం పట్ల పలువురు అభినం దించారు.

బీర్‌పూర్: అక్రమంగా తరలిస్తున్న ఏడు క్వింటాళ్ల రే షన్ బియ్యాన్ని పట్టుకొని ఆటోను సీజ్ చేసి తరలిస్తున్న వ్య క్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గౌతమ్ పవర్ తెలిపారు. బీర్‌పూర్ మండలంలోని కోమన్‌పల్లి గ్రామ శి వారు ప్రాంతంలో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గుర్తించి ఆటోను పోలీసు స్టేషన్‌కు తరలించి ఆటోలో ఉన్న సుమారు ఏడు క్వింటాళ్ల బియ్యం స్వాధీ నం చేసుకున్నామన్నారు. గుండా చంద్రశేఖర్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కొడిమ్యాల : మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన చిర్ర వంశీ(22)అనే యువకుడు శనివారం ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఎస్. సందీప్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు వంశీ అనారోగ్యంతో పాటుగా కడుపు నొప్పి బాధ భరించ లేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తె లిపారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమో దు చేసినట్లు తెలిపారు.

●ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను శనివారం కొడిమ్యాల, పూడూర్ గ్రామ శివారులలో కొడిమ్యాల ఎస్సై ఎస్. సం దీప్, పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్‌లను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపా రు. ఎస్సై మాట్లాడుతూ అనుమతి లేకుండ అక్రమంగా ఇసుకను తరలిస్తే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ధర్మపురి: ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో గల తు మ్మెనాల శివారులో నాటుసార స్థావరాలపై సీసీఎస్ పోలీ సులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అందిన పక్కా సమాచారం మేరకు సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వ ర్లు నేతృత్వంలో సిబ్బంది కలిసి దాడి చేసి నాటుసార కో సం ఉపయోగించే ముడి పదార్థాలు, 13 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. అక్కడే లభించిన ముడిస రుకులు, డ్రమ్ములు, వస్తువులను పూర్తిగా ధ్వంసం చేశా రు. విచారణ నిమిత్తం పోలీసులకు అప్పగించారు.

కథలాపూర్: మండలంలోని చింతకుంటలో జరుగు తున్న కాంటూరు కందకాలు, నీటి గుంతల నిర్మాణ పను లను ఎంపీడీవో శంకర్ పరిశీలించారు. కూలీల సంఖ్య మరింత పెంచడాని సిబ్బంది కృషి చేయాలని సూచించా రు. 260 మంది కూలీలు ఒకే రోజు హాజరు కావడం ప ట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఏపీవో రాజేందర్, ఫీల్డ్ అ సిస్టెంట్ ఉన్నారు.

కోరుట్ల: ప్రభుత్వం ఇటీవల 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం తీసుకున్న దరఖాస్తులను ఎన్‌పీడీసీఎల్ అధికారులు ఆన్‌లైన్ చేస్తున్న నేపథ్యంలో శనివారం ము న్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్యఅనిల్ పరిశీలించారు. ఆన్‌లైన్ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.